# కార్మికుల సేవలు వెలకట్టలేనివి



నిత్యావసర సరుకులు అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల విజయ్‌బాబు

మణికొండ, జూలై 11: నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల విజయబాబు అన్నారు. గురువారం కోకాపేట్‌లో పారిశుధ్య కార్మికులు, వాటర్ లైన్‌మెన్‌లు, విద్యుత్ సిబ్బంది, డ్రైవర్లకు నిత్యావసర సరుకులను కౌన్సిలర్ శివారెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల కార్మికులు చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలను కార్మికులు తప్పకుండా నిర్వర్తిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారన్నారు. వారి సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తున్నామన్నారు. కార్మికులందరికి తామంతా ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుర్గేశ్‌యాదవ్, ఆదిత్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

హిమాయత్‌నగర్,జూలై11: రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సచివాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురువారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్‌గౌడ్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సుమారు రూ.5వేల కోట్లకుపైగా ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో ఉందని తక్షణమే విడుదల చేయాలన్నారు. పోటీ పరీక్షలు రాసే వారితో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో చేరే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి రీయింబర్స్‌మెంట్ మంజూరు కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని నరేందర్‌గౌడ్ తెలిపారు.

## బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి అటానమస్ హోదా

హిమాయత్‌నగర్,జూలై11: నారాయణగూడలోని బాబూ జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి అటానమస్ హోదా దక్కింది.ఏప్రిల్ మాసంలో అటానమస్ హోదా కోసం దరఖాస్తు చేయగా గురువారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) అటానమస్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులిచ్చింది. నగరంలో ఎంతో పేరు పొందిన బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పనితీరు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ బోధన, అభ్యాస విధానాలను పరిశీలించి యూజీసీ అటానమస్ హోదాను ప్రకటించిదని తెలిపారు.



## కౌసర్ కాలనీలో కలుషిత సమస్యకు చెక్

సిటీబ్యూరో, జూలై 11 (నమస్తే తెలంగాణ ) : ప్రజావాణిలో వచ్చిన విన్నపానికి జీహెచ్ఎంసీ పరిష్కారం చూపింది. బల్కాపూర్ చెరువులో కలుషితమైన నీరుతో కౌసర్ కాలనీ, దాని చుట్టూ పక్కల కాలనీల బోర్లు కలుషితం అవుతున్నాయని ప్రజావాణిలో కౌసర్ కాలనీ వాసులు విన్నవించారు. జూబ్లీహిల్స్ నాలా మురుగునీరు బల్కాపూర్ నాలా వెళుతుందని, తద్వారా కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కొత్త చెరువు సర్ ప్లస్ వాటర్‌ను పునరుద్ధరణ చర్యలతో పాటు నాలా ఔట్‌లెట్ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# హేమవతినగర్ బస్తీలో బొడ్రాయి ఏర్పాటు



సంజీవను సన్మానిస్తున్న బస్తీ కమిటీ నాయకులు

ఎర్రగడ్డ, జూలై 11: ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సహకారంతో పదేండ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ఆలయాలు అభివృద్ధికి నోచుకున్నాయని ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ అన్నారు. డివిజన్‌లోని హేమవతినగర్ బస్తీలో అమ్మవారి ఆలయం సమీపంలో బొడ్రాయి ఏర్పాటుకు పార్టీ నేతలు, బస్తీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో సంజీవ మాట్లాడుతూ ఎర్రగడ్డ డివిజన్‌కు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలతో పాటు ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే గోపీనాథ్ ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. త్వరలో జరుగనున్న బోనాల పండుగకు ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తామని తెలిపారు. అనంతరం సంజీవను కమిటీ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో హేమవతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలు, యాదగిరి, నర్సింగ్‌రావు, దస్తగిరి, జంగయ్య, టింకూ, రాము, సదానంద తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో దోమల నివారణ



అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ మన్నెకవితారెడ్డి

జూబ్లీహిల్స్,జూలై11: దోమల నివారణకు సమష్టిగా పోరాటం చేయాలని వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నెకవితా గోవర్ధన్ రెడ్డి సూచించారు. గురువారం బంజారా హిల్స్‌లోని 'గటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల'లో డెంగీ దోమల నివారణకు చేపట్టిన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంట్లో పాత వస్తువుల్లో నీళ్లు తొలగించాలని, పాత టైర్లు, కూలర్లు, కుండలు, ఇంటిపైన పడేసే పనికిరాని వస్తువులలో నిలిచిన వర్షపు నీటిని తొలగించాలని సూచించారు. పరిశుభ్రతతో దోమలను అరికట్టవచ్చుని.. ఇంటి పరిసరాలలో మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ఆదేశాలతో పాఠశాల హెచ్ఎం కొర్స యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూసీడీ డీపీఓ ఆశ వెరోనికా, ఎంటమాలజీ ఏఈ రజిత, ఉపాధ్యాయులు, సీఓలు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ పనులు పరిశీలన



స్థానిక నాయకులతో కలిసి రిజర్వాయర్‌ను సందర్శించిన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్,జూలై11: రహ్మత్‌నగర్‌లో రిజర్వాయర్ పనులు పూర్తయితే డివిజన్‌లో తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తెలిపారు. గురువారం ఎస్పీఆర్ హిల్స్‌లో తుది దశకు చేరుకున్న 3 ఎంఎల్ రిజర్వాయర్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ రిజర్వాయర్ పనులు పూర్తయితే 30 లక్షల లీటర్ల నీరు సరఫరా అవుతుందని గతంలో 1 ఎంఎల్ రిజర్వాయర్‌తో 10 లక్షల లీటర్ల నీరు మాత్రమే అందేదని అన్నారు. నీటి సమస్యల పరిష్కారానికి పనులు త్వరితగతిన పూర్తిచేయాల్సిందిగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలిసి కోరినట్లు తెలిపారు. వాటర్ వర్క్స్ ఎస్పీఆర్ హిల్స్ సెక్షన్ మేనేజర్ రాజేందర్ పాల్గొన్నారు.

# 13న శ్రీ జగన్నాథ రథయాత్ర

ఖైరతాబాద్, జూలై 11 : ఇస్కాన్ మియాపూర్ ఆధ్వర్యంలో ఈ నెల 13న శ్రీ జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ఆలయ అధ్యక్షుడు శ్రీరామదాస తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందానగర్‌లోని ఆర్ఎస్ బ్రదర్స్ రోడ్ నుంచి మధ్యాహ్నం 2 గంటలకు యాత్ర ప్రారంభమవుతుందని మదీనాగూడ, ఆల్విన్ క్రాస్‌రోడ్, మియాపూర్ క్రాస్ రోడ్, జేపీనగర్ మీదుగా విశ్వనాథ్ గార్డెన్ వరకు కొనసాగుతుందన్నారు. ఈ మహోత్సవంలో భక్తులు వేలాదిగా హాజరవుతారని, సాయంత్రం భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు, యాగం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆనంద్ గోపీనాథ్ దాస్, గోపరాజు శ్రీనివాస్, మధు, శ్యాందాస్ పాల్గొన్నారు.



జగన్నాథ రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శ్రీరామదాస







# బాల కార్మికులు బడికి వచ్చేలా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకట్‌రెడ్డి

బండ్లగూడ,జూలై 11: బాల కార్మికలను పని నుంచి విముక్తి కల్పించి బడికి పంపే బాధ్యత విద్యాశాఖదే అని మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ కన్వీనర్ వెంకటరెడ్డి తెలిపారు. గురువారం చాంద్రాయన్ గుట్టలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా తల్లుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టబద్ధత కలిగిన పిల్లల తల్లిదండ్రులను స్కూల్ కమిటీ చైర్మన్‌గా నియమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ కేటాయించాల్సిన 15 శాతం నిధలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలల స్థితిగతులు, మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి, మండలాల కన్వీనర్లు సభ్యులు పాల్గొన్నారు.

## మధురానగర్‌లో నాగుపాము కలకలం

వెంగళరావునగర్, జూలై 11: మధురానగర్‌లో గురువారం నాగుపాము కలకలం రేపింది. మధురానగర్ జీ బ్లాక్ లోని రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న వారు నాగు పాము పిల్లను చూసి భయాందోళనకు గురై పరుగులు తీశారు. కార్పొరేటర్ దేదీప్య విజయ్ కు కాలనీవాసులు సమాచారం ఇవ్వడంతో వెంటనే కార్పొరేటర్ స్నేక్ సొసైటీకు సమాచారం అందించారు. స్నేక్ సొసైటీ నుంచి థామస్ హనీ అనే వలంటీర్ వచ్చి ఆ నాగుపాము పిల్లను పట్టుకుని బాటిల్‌లో బంధించారు. నిర్మానుష్య ప్రాంతంలో పాముని విడిచి పెడ్తామని స్నేక్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు.



## ఉల్లాసంగా .. ఉత్సాహంగా

బండ్లగూడ, జూలై 11: రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను ఉత్సాహంగా నిర్వహించారు.ప్రథమ సంవత్స రం విద్యార్థులకు ద్వితీయ సంవత్సం విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం ఆట పాటతో విద్యార్థులు ఆడిపాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాన్య, స్వప్న, కిరణ్‌కుమార్,చంద్రశేఖర్,కృష్ణారెడ్డి,మురళి,శ్రీజన్య,కరుణకర్,నవీన్,కిషన్,గోపీకృష్ణారెడ్డి,చంద్రశేఖర్,శశిధర్,నర్సింగ్,కుమార్,ఫర్వీన్,రఫీ పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఖైరతాబాద్, జూలై 11 : స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో లక్డీకాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలో విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అలవలంభిస్తుందన్నారు. రాష్ట్రంలో సుమా రు 8వేల కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, సకాలంలో చెల్లించకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, అశోక్ రెడ్డి, స్టాలిన్, చరణ్‌శ్రీ, సునీల్, విగ్నేష్, వంశీ పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



సునీల్ (ఫైల్)

ఖైరతాబాద్, జూలై 11 : టెంట్ హౌజ్‌లో వర్కర్‌గా పని చేస్తున్న ఓ యు వకుడు క నిపిం చకుండా పోయాడు. ఖైర తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఖైరతాబాద్ బుడగజంగం బస్తీకి చెందిన సద్దుల యాదమ్మకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు సునీల్ ఏసీ గార్డ్స్‌లోని మూస అనే వ్యక్తికి చెందిన టెంట్‌హౌజ్‌లో పనిచేస్తున్నాడు. 10న ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. తన కొడుకు ను టెంట్ హౌజ్ యజమాని మూస తరచూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇండ్ల మధ్యలో శ్మశాన వాటిక ఏర్పాటు చేయొద్దు



విఘ్నేశ్వర కాలనీ వాసులతో చర్చిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

బండ్లగూడ, జూలై 11: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక ప్రభుత్వ స్థలాలు ఉండగా కాలనీలో శ్మశాన వాటిను ఏర్పాటు చేయడం ఎంత వరకు సమజసం కాదని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలంలో శ్మశాన వాటిక ఏర్పాటు కోసం పనులను ప్రారంభించారు. కాగా కాలనీ అసోసియేషన్ సభ్యులు అడ్డుకుని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో పాటు స్థానిక నాయకుల దృష్టికి తీసుకుపోయారు.దీంతో వారు పనులను నిలిపి వేయాలని తెలిపిన తమకు పట్టనట్టుగా పనులను చేస్తుండటంతో మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆయన గురువారం స్థలాన్ని సందర్శించి కాలనీ వారితో చర్చించారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ఇండ్ల మధ్యలో శ్మశాన వాటికను ఏర్పాటు చేయడం తగదన్నారు. ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జర్నలిస్ట్‌లపై దౌర్జన్యాన్ని నిరసిస్తూ దీక్ష

జూబ్లీహిల్స్, జూలై 11: ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగ అభ్యర్థుల నిరసన దీక్షల కవరేజ్‌కు వెళ్లిన జర్నలిస్ట్‌లపై పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ గురువారం వైఆర్‌టీవీ జర్నలిస్ట్ రంజిత్ స్టూడియోలో ఒక్కరోజు నిరసన దీక్ష నిర్వహించారు. ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఈ దీక్షలను ప్రారంభింపచేయగా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు. కాగా సాయంత్రం ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీక్షలను విరమింపచేశారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు రాజీవ్ సాగర్, అనిల్ కురుమాచలం, దూదిమెట్ల బాలరాజు యాదవ్, గడ్డి అన్నారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దమ్మ రమేశ్, రాష్ట్ర కార్యదర్శి జంగయ్య, బొల్లు నాగరాజు యాదవ్, పరమేశ్ గౌడ్, నాగేంద్రరావు, మధు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మీనారాయణకు రాజ్యసభ సీటు ఇవ్వాలి

ఖైరతాబాద్, జూలై 11 : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్‌కు రాజ్యసభ సీటు కేటాయించాలని లంబాడా హక్కుల పోరాట సమితి ఏక్ మాత్రో రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోతు మంగిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి



రాకేశ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న స్వామి

హిమాయత్‌నగర్,జూలై11: రాష్ట్రంలోని పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదిగేందుకు కృషి చేయాలని అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పిలుపు నిచ్చారు.తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళీ అధ్యక్షతన గురువారం నారాయణగూడలోని పద్మశాలీ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పద్మశాలీ యువత మరింత చైతన్యవంతులై ప్రభుత్వ పరంగా వచ్చే హక్కులను సాధించుకోవాలన్నారు.అనంతరం సంఘం యువజన విభాగం గ్రేటర్ అధ్యక్షుడిగా చిన్ని రాకేశ్‌ను నియమిస్తూ వారు నియామక పత్రాన్ని అందజేశారు. నాయకులు భాస్కర్, రామచందర్‌రావు, అమరేందర్, శివ శంకర్, ప్రవళిక,అంబటి శ్రీనివాస్, భిక్షపతి, శ్రావణ్, జ్ఞానేశ్వర్, దేవేందర్, జగదీశ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేత

జూబ్లీహిల్స్,జూలై11: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మైరాన్ హోమ్స్ అండగా నిలిచింది. నాంపల్లి మండలంలోని రిసాల అబ్దుల్లా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 100 మందికి పైగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లతో పాటు బుక్స్, స్టేషనరీని అందించారు. ఈ మేరకు ఆ సంస్థ ఎండీ యువరాజ్ గురువారం పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం నాహీద్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు భరించలేక భర్తపై భార్య ఫిర్యాదు

వెంగళరావునగర్ జూలై 11: ఓ ఇల్లాలిని నిత్యం తాగొచ్చే భర్త విచక్షణరహితంగా కొట్టడంతో వేధింపులు భరించలేక ఆ ఇల్లాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం..వరంగల్ జిల్లా నమిలిగొండకు చెందిన చెట్ల శిరీష(24)రహ్మత్ నగర్ లో నివాసం ఉండేది. యూసుఫ్‌గూడ లోని రత్నదీప్ సూపర్ మార్కెట్ లో ప్రమోటర్ గా పనిచేసేది. అదే సూపర్ మార్కెట్లో పనిచేసే జగదీశ్వర్‌తో ప్రేమ వివాహం చేసుకుంది. పెళ్లైన మొదటి నెలకే గర్భం దాల్చింది. మద్యం తాగొచ్చే భర్త జగదీశ్వర్ శారీరకంగా,మానసికంగా చిత్రహింసలు పెట్టేవాడు. మద్యం మత్తులో భార్య కడుపు పై తన్నాడు. దాంతో మూడు నెలలకే అబార్షన్ అయింది. మళ్లీ ప్రెగ్నెన్సిగా ఉన్న శిరీషను గురువారం తెల్లవారుజామున కడుపుపై, ఛాతి పై భర్త జగదీశ్ కొట్టాడు. దీంతో బాధితురాలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ దంపుతులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. జగదీశ్వర్ తండ్రి పోలీసు బెటాలియన్‌లో ఆర్ ఎస్సైగా పని చేస్తున్నారు. శిరీషను స్టేట్ హోంలో ఆశ్రయం కల్పించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్మశానవాటిక పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్

మణికొండ, జూలై 11: నార్సింగి మున్సిపాలిటీలో మెరుగైన వసతులను కల్పించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ స్పష్టం చేశారు. మంచిరేవులలో రూ. 30 లక్షల వ్యయంతో ముస్లిం గ్రేవ్‌యార్డ్ పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్, కమిషనర్ ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్ పద్మవీరారెడ్డి పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్ మాట్లాడుతూ మంచిరేవులలోని స్థలంలో గతంలో అనేక సార్లు ముస్లింలు శ్మశానవాటిక ఏర్పాటు కోసం కోరారన్నారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ నెలిపల్లి బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు దొబ్బ లక్ష్మణ్, ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ అధికారి శేఖర్, దొబ్బ యాదయ్య, భాస్కర్, ఎండీ అప్జల్, అక్బర్, ఆజాం, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mr. Mohd Saleem,** this notice is hereby given to the general public that my client is the owner of the property being Plot bearing No.34 (Old No.1602/1) admeasuring 200 Sq.Yds in Sy.No.134/20 situated at TATA Nagar, Mailardevpally Village, Rajendranagar Mandal and Municipality, R.R.District, having acquired the same vide a Registered Sale Deed bearing document No.8991 of 2018 dated 20.08.2018 from Mr.Mohammed Sadiq.

It is informed to the general public that my client, **Mr. Mohd Saleem** has lost/misplaced the original link documents of the property i.e Registered Sale Deed bearing document No.5378 of 1985 dated 31.07.1985 in favour of Mr.A.Nageshwar Rao and Registered Sale Deed bearing document No.2997 of 1999 dated 24.07.1999 in favour of Mr.MD Raoof Ahmed while travelling and the same are not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Title deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 10 days from the date of publication of this notice with relevant documents in support of their claim.

Sd/- **SRIRAM REGANI,**
Advocate
Address : Flat no # 307, MNK'S Vittal's Central Court , New Bhoiguda, Secunderabad, PIN Code # 500003. **Cell: 9849781090**

**PUBLIC NOTICE**

General public it is hereby inform that our Client Sri Kommu Srinivas, S/o. Late K.Sriramulu, Aged about 41 years, Occ: Business, R/o. H.No. 7-70/1/3, Chowderguda Village, Shamshabad Mandal, Ranga Reddy District, TS- 501 218. (Hereinafter referred to as "VENDOR"), Our clients states that he is an absolute owner and possessor of the Door No. 22-57/G/F/101, the Flat No. 101, on First Floor, Admeasuring 640 Square Feets (including common area) in Apartment known as **VAISHNAVI TOWERS,** along with proportionate undivided share of land admeasuring: 29 Square yards of out of total land admeasuring 1192 Square Yards or 996.63 Square Meters on Plot No. 54, 55, 56 and 57 (Southern part) in survey Nos. 576, 570, 573/Part, 574/Part and 575/Part, Situated at **RALLAGUDA TO GAS COMPANY MAIN ROAD,** Shamshabad Village, Shamshabad Municipality and Mandal, Ranga Reddy Dist., covered by ward and Block No. 22, PTIN No. 1199510521, through a Registered Sale Deed, vide Document No. 1389 of 2022, Dated 10-02-2022, Book-I, Registered at S.R.O. Shamshabad, Ranga Reddy Dist. Our clients states that they offered to alienate the said property to Sri Gunti Praveen Kumar, S/o. G.Sudarshan, Aged about 36 years, Occ: Business, R/o. H.No. 3-32, Kothwalguda Village, Shamshabad Mandal, R.R. District, TS. (Hereinafter referred to as "VENDEE"), for a total sale consideration of Rs. 21,25,000/- (Rupees Twenty one Lakhs Twenty Five Thousand Only) and you approached our clients and accepted to purchase the above said property for the said sale consideration but you are failed to perform your contract, Out clients issued a legal notice on Dated 14-05-2024, to get the Registration of above said property in your favour within FIFTEEN (15) DAYS from the date of receipt of this notice, But till date you did not come forward to pay the balance sale considerations to our clients as sufficient time given by our clients, you utterly failed to perform your part of contract.

Therefore, I hereby informed upon you on behalf of our clients the Agreement of Sale, Dated 25-05-2023, Stands Cancelled between you and our client as sufficient time was lapsed as per the Agreement of Sale. That being so, it is reliably learnt by our client that you was making hectic efforts to alienate and to change the nature of schedule property despite pendency of balance consideration. As such the general public are hereby cautioned not to make any negotiations with regard to schedule property with the above Vendee. Even after this publication If any person or persons proceeds for the same they will be doing so at their own risk and consequences.
Hence this caution Notice.

**Sd/- M.Y. LAW FIRM & ASSOCIATES,**
**M/s M.YADAIAH GOUD,**
**M.RAMA KRISHNA GOUD, Advocates**
Office at Flat No. 201, JD Residency, Shamshabad Municipal, R.R. Dist., T.S-501 218, **Cell: 09182541234.**